క్లుప్తంగా

ఆర్థికసాయం



నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన అన్న శివ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి స్నేహితులు అల్లి రాజ్‌కుమార్, తదితరులు ఆదివారం రూ.65 వేల 900 నగదు సాయం అందజేశారు. తొలుత శివ చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో శివ స్నేహితులు మర్రి వేణు, ఈర రాజు, వేముల వేణు, గజ్జి రాజు, కృష్ణమూర్తి, కొమ్మ రాజు, భాస్కర్, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

'మోకుదెబ్బ' ఆధ్వర్యంలో..



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన తండ హరికృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి మోకుదెబ్బ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం రూ.65 వేల సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య, అనంతుల రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో సదరు రూ.65 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సాంబయ్య, రమేశ్‌గౌడ్ మాట్లాడారు. మోకుదెబ్బ ఆధ్వర్యంలో దాతల సహాయం కోరగా రూ.65 వేలు సమకూరగా వాటిని బ్యాంక్‌లో డిపాజిట్ చేసి బాధిత కుటుంబానికి బాండ్ అందజేసినట్టు తెలిపారు. తొలుత హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దూపటి కృష్ణమూర్తి, జగిత్యాల ఈఓ పీఆర్డీ తండ జగదీశ్, కోతి వెంకన్న, గొల్లపల్లి సరేశ్, తడుక శ్రీనివాస్, వడ్లకొండ సతీశ్, తండ అరవింద్, మాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అప్పల్‌రావుపేటలో..



నెక్కొండ : మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామానికి చెందిన మందపురి భిక్షపతి ఇటీవల ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబానికి అతడితో కలిసి 1992–93లో పదో తరగతి చదువుకున్న బాల్యస్నేహితులు రూ.50 వేల సాయం అందజేశారు. తొలుత భిక్షపతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భిక్షపతి స్నేహితులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, తాటిపర్తి అంజన్‌రెడ్డి, రాచకొండ రఘు, మహ్మద్ అన్వర్ పాషా, చల్లా యాకూబ్ రెడ్డి, మాదాటి శ్రీనివాస్, కక్కెర్ల ఐలయ్య, మురళీ, రాజు, భాస్కర్, విజయ్ పాల్గొన్నారు.

నందనాయక్‌తండాలో..



గీసుకొండ : మండలంలోని నందనాయక్‌తండాకు చెందిన బాదావత్ బద్రి రాందాస్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు జిల్లా నాయకుడు, ప్రముఖ సామాజిక సేవకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి ఆదివారం రూ.5 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సౌజన్య, నాయకులు చాడ కొమురారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, నాయకులు మర్రెడ్డి, సాయిలి ప్రభాకర్, కొమ్ము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఖానాపురం : స్థానిక ఎస్సై రఘుపతిని మండలంలోని వేపచెట్టుతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోతు రాజు ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సతీశ్, మురళీ, బావుసింగ్, శ్రీను పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

దామెర : మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన నల్ల శృతి అదృశ్యమైంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన నల్ల కుమారస్వామి కూతరు శృతి నర్సింగ్ చదువుతోంది. శనివారం మధ్యాహ్నం నుంచి ఇంటి వద్ద కనిపించకపోవడంతో ఆదివారం శృతి తల్లిదండ్రుల స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. శృతి 4.5 అడుగులు, చామనచాయ రంగులో ఉంటుందని, ఆచూకి తెలిసిన వారు 8712685228, 8712685020 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

జీవితంలో విద్యార్థి దశ కీలకం



సదస్సులో మాట్లాడుతున్న రంగనాథస్వామి

నర్సంపేట : జీవితంలో విద్యార్థి దశ కీలకమని వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ దాస్యం రంగనాథస్వామి తెలిపారు. పట్టణంలోని మదర్స్‌ల్యాండ్ హైస్కూల్‌లో 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు వికాస తరంగిణి నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నతనంలోనే జ్ఞానాన్ని, సంప్రదాయాలను, సంస్కృతిని విద్యార్థులకు నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా విద్యార్థుల ఉన్నతికి బాటలు పడతాయని చెప్పారు. తొలుత వికాస తరంగిణి అధ్యక్షుడు ఎంవీ.కృష్ణారావు విద్యార్థులు మంచి మార్కులు సాధించడంలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. ఉన్నత విద్య వల్ల జీవనోపాధి లభిస్తుందని చెప్పారు. ప్రజ్ఞ, సంస్కారంతో జీవితంలో రాణించడం అలవడుతుందని తెలిపారు. మదర్స్ ల్యాండ్ హైస్కూల్ కరస్పాండెంట్ రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా జీవితంలోనూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏఎస్‌ఆర్ ఫౌండేషన్ బాధ్యుడు ఎర్రబోయిన రాజశేఖర్, స్వయంకృషి సేవా సంస్థ బాధ్యుడు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం యువ వికాస రాము చదువులమ్మపై గేయం ఆలపించి అలరించారు. కార్యక్రమంలో ఆర్థిక వికాస యతిపతి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రం'లోని బీజేపీ పతనం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

- ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ రమేశ్

నర్సంపేట : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పతనం ఖాయమని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేశ్ అన్నారు. ఆ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన రైతు భవన్‌లో ఆదివారం నిర్వహించిన వివిధ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశానికి రమేశ్ హాజరై మాట్లాడారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తూ చట్టం చేసి రుణ విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ దీర్ఘకాలంగా పోరాడుతున్న రైతులపై కేంద్రంలోని బీజేపీ నిర్బంధాన్ని ప్రయోగించిందని, అణిచివేత ధోరణి అవలంభించిందని విమర్శించారు. స్వామినాథన్ సిఫార్సులను తుంగలో తొక్కిందని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను మోసగిస్తూ కార్పొరేట్ శక్తులకు కోట్లాది రూపాయల రాయితీలిస్తోందని ధ్వజమెత్తారు. రైతుల హక్కులను కాలరాస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈనెల 14న తలపెట్టిన ఛలో ఢిల్లీకి మద్దతిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు గోనె కుమారస్వామి, జిల్లా కన్వీనర్లు కుసుంబ బాబురావు, వీరగోని శంకరయ్య, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, నాయకులు ఓదెల రాజన్న, మంద రవి, ఊరటి అంశాల్‌రెడ్డి, సిరుల రవీందర్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



చెన్నారావుపేట : జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రమేశ్‌కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మండల కేంద్రంలో మీడియాతో ఆదివారం మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణకు పాటుపడతానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడికి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న గోపాల్‌నాయక్

చెన్నారావుపేట : కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ స్పష్టం చేశారు. మండలంలోని ఖాదర్‌పేటలో సీడీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్తుల రవాణా సదుపాయం కోసం రోడ్డు నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీడీఎఫ్ నిధులు మంజూరు చేశారని చెప్పారు. గ్రామంలో అవసరమైన ఇతర అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. నిధులు మంజూరు చేసిన క్రమంలో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గూడ మహేందర్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేశ్, నాయకులు నాయకులు మంద యాకయ్య, కూస సుదర్శన్ పటేల్, పెండ్లి రాజేందర్, చాపల మధూకర్, బండి హరీశ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన హన్మకొండ రఘు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.20 వేల సాయం అందజేశారు. అలాగే నాచినపల్లిలో వేముల కొంరయ్య చనిపోగా అతడి కుమారుడు రవీందర్‌రెడ్డిని, ఈర్ల మోహన్‌రాజ్ మృతి చెందగా ఆయన తండ్రి రాజయ్యను, జంగ మల్లమ్మ మృతి చెందగా ఆమె కుమారుడు బాల్‌రెడ్డిని, అండ్ర కమలమ్మ మృతి చెందగా ఆమె కూతురు నాగెల్లి అరుణను, మసిక సాంబయ్య మృతి చెందగా ఆయన కుమారుడు రాజును, కటకం నర్సింహరాములు మృతి చెందగా ఆయన కుమారుడు కటకం సతీష్‌ను, నల్ల రాంరెడ్డి మృతి చెందగా ఆయన భార్య విజయను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, నాయకులు జంగా రాజిరెడ్డి, తుమ్మలపెల్లి మహేందర్, ముత్యాల స్వామి పాల్గొన్నారు.

జాతరను విజయవంతం చేయండి



నియామక పత్రం అందజేస్తున్న గోపాల్‌నాయక్

చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెం శివారులోని పదహారు చింత్ తండా సమీపంలోని నక్కలగుట్టపై నిర్వహించనున్న లక్ష్మీనృసింహస్వామి జాతరను విజయవంతం చేయాలని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ బానోతు రమేశ్‌నాయక్ కోరారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో బానోతు రమేశ్‌ను ఉత్సవ కమిటీ చైర్మన్‌గా నియమిస్తూ పత్రాన్ని ఆదివారం అందజేశారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. ఏటా హోలీ పర్వదినాన నక్కలగుట్ట లక్ష్మీనృసింహస్వామి జాతర నిర్వహిస్తారని తెలిపారు. పార్టీలకు కతీతంగా ఐక్యంగా జాతర విజయవంతానికి భక్తులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపీటీసీ రమాభాయ్, మైబుసింగ్ రాథోడ్, గౌరవ అధ్యక్షుడు ధన్‌సింగ్, నాయకులు వీరన్న నాయక్, నర్సునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం



పర్వతగిరి : మండలంలోని చెరువుకొమ్ముతండాలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధమై నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామని ఎంపీపీ కమల పంతులు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, మాజీ సర్పంచ్ దేశీరాం భరోసా ఇచ్చారు. బాధితులను ఆదివారం వారు సందర్శించి మాట్లాడారు. అనంతరం బాధితులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున ఎంపీపీ, బట్టలు జిల్లా కోఆప్షన్ సభ్యుడు, బియ్యం, నిత్యావసర సరుకులు మాజీ ఉపసర్పంచ్ బాలాజి అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమార్, నాయకులు భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయికి 'భారతరత్న' ప్రకటించాలి



నివాళులర్పిస్తున్న నరేశ్, నాయకులు

నర్సంపేట రూరల్ : సావిత్రీబాయి పూలేకు భారతరత్న అవార్డు ప్రకటించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేటలోని ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌లో సావిత్రీబాయి పూలే 127 వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నరేశ్ మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళల చదువు కోసం, సమాజంలో అసమానతల తొలగింపునకు సావిత్రీబాయి పూలే నిరంతరం పాటుపడ్డారని కొనియాడారు. ఆమెను మహిళా చైతన్యమూర్తిగా అభివర్ణించారు. సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక మహిళా ఉద్యమకారిణిగా కొనియాడారు. అంతటి ఘన చరిత్ర కలిగిన సావిత్రిబాయి పూలేను భారతరత్న అవార్డు ప్రకటించాలని తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పార్థు, రమేశ్, ప్రవళిక, స్వప్న, రమ్యశ్రీ, గంగ, రచన, మౌనిక, ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు యజమానిపై కేసు

సంగెం: మండలంలోని పల్లార్‌గూడలో శ్రీ మహాలక్ష్మి బిన్నీ రైస్‌మిల్లు యజమానిపై సివిల్ సప్లయ్ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మహాలక్ష్మి బిన్నీ రైస్ మిల్లుకు 2022–23 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌లో 1534.360 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ కోసం ఇచ్చారు. అందులో 1028.021 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలని కోరగా యజమాని యాకాంబ్రాచారి కేవలం 543.905 మెట్రిక్ టన్నుల బియ్యం ఇచ్చి మిగతావి అక్రమంగా అమ్ముకున్నాడు. అతడిపై సివిల్ సప్లయ్ అధికారులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

'కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం'

ఆత్మకూరు : కేంద్రంలో అధికారం చేపట్టబోయేది మళ్లీ బీజేపీనే అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడెప్పాడ్‌లో ఆదివారం పార్టీజెండా ఆవిష్కరించి సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ కాచం గురుప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రాజు, మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి బయ్య పైడి, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, ఎంపీటీసీ బయ్య రమరాజు, ఆర్‌టీఐ కన్వీనర్ శ్రావణ్‌కుమార్, జిట్టె మధు, శ్రవణ్ పాల్గొన్నారు.

నాగుర్ల జన్మదిన వేడుక

ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లో బీఆర్ఎస్ నాయకుడు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు జన్మదినాన్ని నిర్వహించారు. కేక్ కట్‌చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ కోఆప్షన్‌సభ్యుడు బాబువియా, తోట గణపతి, తదితరులు పాల్గొన్నారు.

'కార్యకర్తలను కాపాడుకుంటాం'

ఐనవోలు : పార్టీ కోసం కష్టపడ్డా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దని, అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినా కొంతమంది వెన్నుపోటుదారుల వలన ఓడిపోయామని గుర్తు చేశారు. రానున్న పార్లమెంట్, స్థానికసంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, కోఆప్షన్ సభ్యుడు గుంశావలీ, నాయకులు మజ్జిగ జైపాల్, రాజు, సోమేశ్వర్‌రావు, కోమలత, రాఘవులు, నరేష్, సతీష్, విక్రమ్, లక్ష్మణ్, భాస్కర్, శ్రీను, భిక్షపతి పాల్గొన్నారు.

ఎంఎస్పీకి చట్టపరమైన భరోసా తప్పదు



సమావేశంలో మాట్లాడుతున్న శోభన్

నర్సంపేట : రైతుల ఆత్మహత్యల నివారణ కోసం అన్ని రకాల పంటలకు కనీ మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించేలా చట్టపరమైన భరోసా ఇవ్వక తప్పదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. పట్టణంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన జిల్లా విస్తృత సమావేశంలో శోభన్ మాట్లాడారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతుండడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. మతం పేరుతో మత విద్వేషాలను రగిలిస్తూ మళ్లీ అధికారంలోకి రావడానికి కుట్ర చేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపెల్లి బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి, కడియాల వీరాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఇస్లావత్ నెహ్రూజీ, చింతకింది తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, మల్లికార్జున్, బిల్ల భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సంఘం పురోగతి



సమావేశంలో మాట్లాడుతున్న సాదిక్ పాషా

నర్సంపేట : సమష్టి కృషితోనే పురుషుల పొదుపు సంఘం సమితి అభివృద్ధి చెందుతుందని అధ్యక్షుడు మహ్మద్ సాదిక్ పాషా తెలిపారు. పట్టణంలోని 19వ వార్డులో అధ్యక్షుడు కక్కెర్ల రమేశ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన 12వ వార్షిక మహాసభలో ఆయన మాట్లాడారు. సంఘం ఆవిర్భావం నుంచి ప్రణాళిక, సమన్వయంతో సంఘాన్ని ముందుకు నడిపిస్తున్నట్టు తెలిపారు. సభ్యులు ఐదుగురు బృందం సభ్యులుగా ఉన్న అప్పు తీసుకుంటున్న సభ్యుడికి ఎలాంటి ఆస్తులు తాకట్టు లేకుండా కేవలం నలుగురి జమానాతుతో అప్పు ఇస్తున్నట్టు తెలిపారు. సభ్యులంతా సకాలంలో అప్పు, పొదుపు చెల్లించాలని సూచించారు. సభ్యులకు ఆర్థిక తోడ్పాటు, సంక్షేమానికి సంఘం పాటుపడుతుందని చెప్పారు. తొలుత పొదుపు సంఘాల అభివృద్ధి రూపకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు ఎ.రమేశ్, ఇతర సంఘాల అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, చలకంటి కొమురయ్య, ఎం.శ్రీనివాస్, ఆర్.యాదగిరిస్వామి, నాగుల్ మీరా, మహ్మద్ రఫీ, సంఘం ఉపాధ్యక్షులు గొడిశాల గిరినాథ్, ఎదురబోయిన రామస్వామి, కలవచర్ల వాసుదేవాచారి, మహాదేవుని జగదీశ్, శేర్ల శ్రీనివాస్, పాదిల రాంచందర్, పస్తం కృష్ణ, బోయిని మహేశ్, ఎర్రబెల్లి రాజ్‌కుమార్, కందగట్ల సారంగపాణి, పస్తం ఎల్లాస్వామి, గణకుడు గోరంటల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షుడు వీరారెడ్డి

చెన్నారావుపేట : ఉద్యమకారులు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈనెల 12న హైదరాబాద్‌లో మహాసభ నిర్వహించనున్నట్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, పోతు జ్యోతిరెడ్డి ఆదేశాల మేరకు తలపెట్టిన మహాసభకు ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి మేడిద లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు వీరాసింగ్, నాయకులు సింగారపు సునిల్‌కుమార్, శీలం రాజు, బానోతు గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

నర్సంపేట : బీజేపీ బలోపేతమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆ పార్టీ నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ ఇన్‌చార్జ్ డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కోరారు. మండలంలోని ఆకులతండాకు చెందిన కేశబోయిన నరేశ్‌తోపాటు మరో పది మంది యువకులు ఆ పార్టీలో ఆదివారం చేరగా వారికి రాణాప్రతాప్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ప్రధాని మోదీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమానికి పాటుపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్‌రెడ్డి, యువమోర్చా నాయకులు విఘ్నేశ్, సప్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు సన్మానం



ఎంపీ రవిచంద్రను సన్మానిస్తున్న నాయకులు

నెక్కొండ : బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మండలంలోని సూరిపెల్లి గ్రామంలోని శివాలయ పాలక మండలి చైర్మన్ కోటగిరి సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు హైదరాబాద్‌లో ఆదివారం శాలువా కప్పి సన్మానించారు. తొలుత గ్రామస్తులు ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. రవిచంద్ర రాజ్యసభకు ఏకగ్రీవంగా కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తున్న క్రమంలోనే బీఆర్ఎస్ అధిష్టానం ఎంపీ పదవి కట్టబెట్టిందని తెలిపారు. సూరిపెల్లిలోని శివాలయానికి ఆర్థిక సాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో శివాలయ పాలక మండలి కార్యదర్శి పూజారి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సింగారపు భాస్కర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం



ఆత్మకూరు : పురుటి నొప్పులతో బాధపడుతున్న మహిళ 108 వాహనంలో సుఖప్రసవం అయ్యింది. వివరాలిలా ఉన్నాయి. శాయంపేట మండల కేంద్రానికి చెందిన చిల్ల నాగాంజలికి ఆదివారం ఉదయం పురిటినొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆత్మకూరు 108కి సమాచారం అందించారు. ఆస్పత్రికి తీసుకెళ్తుండగా నొప్పులు ఎక్కువగా అయ్యాయి. దీంతో ఈఎంటీ ఎం.రమేష్, పైలట్ ఎం.ప్రకాశ్ చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. నాగాంజలి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సిబ్బంది రమేష్, ప్రకాశ్‌ను పలువురు అభినందించారు.